కోడిపందెం స్థావరాలపై దాడులు

60 మందికి పైగా అరెస్ట్

కోళ్లు, రూ.2 కోట్ల నగదు స్వాధీనం

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (తెలుగుప్రభ) : హైదరాబాద్ శివారు ప్రాంతమైన మొహినాబాద్‌లోని తొల్కటా గ్రామంలోని ఫాం హౌస్‌లో కోడిపందేలు నిర్వహిస్తున్న దందాకు పోలీసులు షాక్ ఇచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. మంగళవారం పోలీసులు దాడులు చేశారు. 60 మందికి పైగా అరెస్ట్ చేశారు. పందెం కోళ్లు, రూ.2 కోట్ల నగదు, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పందేలు నిర్వహిస్తున్న బాధ్యులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మిగతా వ్యక్తులను కూడా గుర్తించేందుకు దర్యాప్తు వేగవంతం చేశారు. కోడిపందేల లాంటి అక్రమ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన పూర్తి

పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ

ఉపాధ్యాయుల నామినేషన్లలో ఒకటి

కరీంనగర్, ఫిబ్రవరి 11(తెలుగుప్రభ) : మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత తిరస్కరణకు గురయ్యాయి. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లను ఎన్నికల అధికారి ఆమోదించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని, నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని వివరించారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతన్నలకు సర్కార్ పెద్దపీట

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (తెలుగుప్రభ బ్యూరో) : రైతులకు ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తెలిపారు. రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతు సంక్షేమం కోసం రూ.55,256 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రైతు భరోసా కింద సుమారు రూ.40 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మొదటి పంట కాలంలో 25.36 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. రైతులకు మంచి చేయాలనే తపనతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం తపిస్తోందని, అందుకు అనుగుణంగా ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, వారి కోసం చేసిందేమీ లేదని ఆరోపించారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయం

హైదరాబాద్, ఫిబ్రవరి 11(తెలుగుప్రభ): ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, డెక్కన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(దిల్) భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ద్విముఖ వ్యూహాన్ని అవలంభిస్తుంది. ఒకవైపు ఉన్న భూములను పరిరక్షిస్తూనే.. మరోవైపు గతంలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి దక్కించుకునేందుకు సిద్ధమవుతోంది. ఆ దిశగా ఇప్పటికే చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. అల్పాదాయ, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు నిర్మించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసింది. హౌసింగ్ బోర్డు, దిల్ పరిధిలో వేల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోనే ఐదు వందల ఎకరాల వరకు ఉన్నాయి. గతంలో జాయింట్ వెంచర్ కింద వివిధ సంస్థలకు భూములు కేటాయించింది. అయితే, ఆయా సంస్థలు నిబంధనల మేరకు వినియోగించని భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది. గతంలో సరైన పర్యవేక్షణ, పరిరక్షణ లేక పలుచోట్ల హౌసింగ్ బోర్డు భూములు ఆక్రమణకు గురయ్యాయి. భూముల ధరలు భారీగా పెరుగుతుండటం, కబ్జాకు గురికావడం, కోర్టులలో కేసులు ఇలా అనేక సమస్యలు, వివాదాల నేపథ్యంలో వాటిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భూములను ఆక్రమణల నుంచి కాపాడుకోవడానికి దాదాపు రూ.25 కోట్లతో ప్రహరీలు నిర్మిస్తోంది.

18 ఎకరాలు స్వాధీనం

రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ హౌసింగ్ బోర్డు 20 జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టింది. ఇందులో 14 ప్రాజెక్టులు పూర్తి కాగా మిగిలినవి కోర్టు కేసుల్లో ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూముల పరిరక్షణతో పాటు కోర్టు కేసులలో ఉన్న ప్రాజెక్టుల్లో ప్రభుత్వవాదనలు బలంగా వినిపించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలతో వేల కోట్ల రూపాయిల విలువ చేసే 18 ఎకరాల భూములను రెండు సంస్థల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఆర్బిట్రేషన్ అవార్డును అనుసరించి ఇందు ఈస్టర్న్ ప్రావిన్స్ ప్రాజెక్ట్ లిమిటెడ్, బండ్లగూడకు సంబంధించిన ఒప్పందం మేరకు అభివృద్ధి చేయని మరియు ఎల్ఐజీ గృహాలు నిర్మించనందున 10.41 ఎకరాల స్థలాన్ని స్వాధీనపరచుకోవడమే కాకుండా భవిష్యత్తులో కబ్జాకు గురికాకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టింది. మధుకాన్ ప్రాజెక్ట్ నుంచి 7.32 ఎకరాలను స్వాధీనం చేసుకుంది. యూనివర్సల్ డెవలపర్స్ గచ్చిబౌలి, కూకట్‌పల్లిలో ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని సస్పెండ్ చేసింది. జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ ద్వారా హౌసింగ్ బోర్డుకు ఎంతోకాలంగా రెవెన్యూ వాటా కింద రావాల్సిన రూ.589 కోట్లకు గాను గత ఏడాది రూ.45 కోట్లు వసూలు చేసింది. హౌసింగ్ బోర్డు, దిల్‌కు సంబంధించిన ఖాళీ స్థలాలకు జియో ట్యాగింగ్ చేసి విలువైన భూములను కాపాడుటకు చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఓపెన్ ల్యాండ్స్ కోసం డీజీపీఎస్ సర్వే నిర్వహించడమే గాక భూములను జియో ట్యాగ్ చేసింది. హౌసింగ్ బోర్డుకు చెందిన 703 ఎకరాల ఖాళీ స్థలాలకు జీపీఆర్ఎస్ సర్వే నిర్వహించింది. హౌసింగ్ బోర్డుకు చెందిన 410 ఎకరాల భూములకు 18 ప్యాకేజీల కింద రూ.10 కోట్ల విలువైన టెండర్లు పిలిచి పనులు చేపట్టగా ఇప్పటికి కాంపౌండ్ వాల్స్ దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయి. అదేవిధంగా దిల్‌కు సంబంధించిన 943.52 ఎకరాల భూములకు 15 ప్యాకేజీల కింద రూ.10 కోట్ల అంచనాతో టెండర్లు పిలిచారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ కాంపౌండ్ వాల్స్ ఈ ఏడాది జూన్ ఆఖరులోగా పూర్తి కానున్నాయి. అంతేగాక భూముల రక్షణకు సీసీ కెమెరాలతో పాటు సెక్యూరిటీ గార్డుల నియామకం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటుంది. రానున్న కాలంలో సీసీటీవీలను కూడా శాటిలైట్ మానిటరింగ్ సిస్టమ్‌తో అనుసంధానించడానికి ప్రతిపాదించింది. హౌసింగ్ బోర్డు ఖాళీ స్థలాల ప్రహరీల నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 28,499 రన్నింగ్ మీటర్ల ప్రహరీ నిర్మాణం వివిధ దశలలో ఉంది.

భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు : మంత్రి పొంగులేటి

'హౌసింగ్ బోర్డు ఆధీనంలోని భూములను చట్టవిరుద్ధంగా ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి సంబంధించిన గజం స్థలం కూడా ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. హౌసింగ్ బోర్డ్ , దిల్ ఆధీనంలో వేల కోట్ల రూపాయిల విలువచేసే భూములు ఉన్నాయి. ఈ భూముల పరిరక్షణకు మా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. హౌసింగ్ బోర్డు భూములను జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ కింద గతంలోని ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అప్పగించాయి. కానీ, నిబంధనల ప్రకారం వినియోగించని భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నాం' అని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT SECUNDERABAD
O.S.no. 2 of 2025

Between:
Kadasi Ashwini & Others ...Plaintiffs
AND
1. The Tahsildhar, Maredpally Mandal, Hyderabad District
2. All concerned ...Defendants

To
1. All concerned ...Defendant no.2

NOTICE

Please take notice that, the Plaintiffs filed the above suit against you for declaration of Plaintiffs as legal heirs of Late P. Srinivas and the same is posted on 27.02.2025. That the general public who ever may concerned can appear before the above said Hon'ble Court on 27.02.2025 at 10.30 AM with objections if any in support of your claim or else the Hon'ble Court will proceed for granting legal heirs certificate in favour of the Plaintiffs.

// BY ORDER OF THE COURT //

H. DAYANAND,
I. SRINIVAS &
D. SHAM SUNDER,
Advocates,
H.no.10-456/2, PVN Colony,
Malkajgiri, Hyderabad-500047
Cell No.8555998931.

కాళేశ్వరంతోనే సాగునీరు

- పంట పొలాలకు అందుతున్న గోదావరి జలాలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- రంగనాయక సాగర్ కాలువ పరిశీలన

సిద్దిపేట, ఫిబ్రవరి 11 (తెలుగుప్రభ బ్యూరో) : కాళేశ్వరంతోనే సాగునీరు అందుతుందని.. ఇందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో పారుతున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగు నీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాల్వ వద్ద సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు తోటలను పరిశీలించారు. మార్కెటింగ్ సమస్యలు, పంటకు సరైన ధర లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను రైతులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయన్నారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, కేసీఆర్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు మార్కెటింగ్, ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొద్దు తిరుగుడు పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర అందించాలన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని, వారి పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు.

బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలి

ఆ తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కొనాయిపల్లి గ్రామంలో పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రామిస్ డే సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రామిస్ నిలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని.., మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీలో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడగొట్టారని విమర్శించారు. 26 జనవరికి రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా ఇస్తామన్నారు.. కానీ, ఇప్పటివరకు పది పైసల మందికూడా అందలేదన్నారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఈ ఆలయం నుంచే ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. కేసీఆర్‌కు కొనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం అంటే ఎంతో ఇష్టమన్నారు. ఏ ముఖ్య కార్యక్రమాన్ని అయినా ఇక్కడి నుంచే ప్రారంభించేవారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆలయాన్ని బీఆర్ఎస్ పాలనతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 15 నెలలుగా ఆలయాలకు నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను కూడా నిలిపివేశారన్నారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలకు కోతలు పెట్టారని, వానకాలం రైతు బంధు ఎగబెట్టి రూ.8 వేల కోట్లు రైతులకు అందకుండా చేశారని ఆరోపించారు.

COUNTRY CONDO'S LIMITED
CIN: L63040TG1987PLC007811
Regd. Office : # 7-1-19/3, 1st Floor, I. S. R. Complex, Kundanbagh, Begumpet, Hyderabad – 500 016, Telangana, India. Ph: 91-40-40266333
Email: info@countrycondos.co.in, Website: www.countrycondos.co.in

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(రూ.లక్షలలో)

క్ర.సం	వివరములు	ముగిసిన 3 నెలలు ఆడిట్ చేయనివి 31.12.2024	ముగిసిన 3 నెలలు ఆడిట్ చేయనివి 31.12.2023	ముగిసిన 12 నెలలు ఆడిట్ చేసినవి 31.03.2024
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం(నికరం)	489.96	613.27	2,532.39
2	నికర లాభం (నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు)	20.64	36.15	194.72
3	నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత)	20.64	36.15	194.72
4	నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత)	15.34	27.27	161.35
5	మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది	15.34	27.27	161.35
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	775.97	775.97	775.97
7	రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)	1,225.76	1,170.17	1,174.88
8	సెక్యూరిటీల ప్రీమియం అకౌంట్	499.35	499.35	499.35
9	నికర విలువ	2,271.26	2,215.67	2,220.38
10	చెల్లించిన బకాయి మూలధనం / రావలసిన బకాయి	-	-	-
11	ఔట్‌స్టాండింగ్ రీడీమబుల్ ప్రాధాన్యత వాటాలు	-	-	-
12	డెట్ ఈక్విటీ నిష్పత్తి (నికర)	-	0.08	0.01
13	ప్రతి వాటా ఆర్జనలు (రూ. 1/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) బేసిక్ : డైల్యూటెడ్ :	0.03 0.03	0.03 0.03	0.21 0.21
14	విమోచన మూలధన రిజర్వు	-	-	-
15	డిబెంచర్ విమోచన రిజర్వు	-	-	-
16	డెట్ సర్వీస్ కవరేజ్ నిష్పత్తి	6.98	7.24	11.42
17	ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ నిష్పత్తి	88.12	15.02	83.85

గమనిక: పైన తెల్పినవి సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికపు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. త్రైమాసికపు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.nseindia.com పై అందుబాటులో ఉన్నది. ఇవి కంపెనీ యొక్క వెబ్‌సైట్లు www.countrycondos.co.in, www.countrycondos.in పై కూడా అందుబాటులో ఉన్నది.

For **Country Condo's Limited**
Sd/-
D. Krishna Kumar Raju
Vice Chairman & CEO
DIN 00115553

Place : Hyderabad
Date : 11-02-2025

కోసలేంద్ర ట్రస్ట్‌తో అక్రమాలు

- 'రామరాజ్యం ఆర్మీ'లో చేరేందుకు రుసుం
- ఇప్పటివరకు రూ.1.02 కోట్ల విరాళాలు
- దేవుడి పేరిట వీర రాఘవరెడ్డి దందాలు
- రంగరాజన్ దాడిలో అరెస్టయ్యాక వెలుగులోకి సంచలన విషయాలు
- ఐదు రోజులపాటు కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (తెలుగుప్రభ) : దేవుడి పేరిట దందాలు నిర్వహిస్తూ.. హిందూ ధర్మ రక్షణతో ప్రజలను మోసగిస్తున్న వీర రాఘవరెడ్డి తీరు చర్చనీయాంశంగా మారింది. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన ఘటనలో వీర రాఘవరెడ్డి సోమవారం అరెస్టయ్యారు. ఈ క్రమంలో అతడి రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు సంచలన విషయాలను బయటపెట్టారు. ప్రధాన నిందితుడిగా ఉన్న వీర రాఘవరెడ్డితోపాటు మరో ఐదుగురు సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, వీరరాఘవరెడ్డి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరరాఘవరెడ్డి మ్యూజిక్ టీచర్‌గా కెరీర్ ప్రారంభించి, పద్ధతి ప్రకారం ప్లాన్ అమలు చేసేందుకు ప్రైవేట్ ఆర్మీని రెడీ చేసుకున్నాడు. కోసలేంద్ర ట్రస్ట్ పేరిట రామరాజ్యం ఆర్మీ అనే ప్రైవేట్ సైన్యం ఏర్పాటుకు పూనుకున్నాడు. 20 నుంచి 50 ఏళ్ల వయసు వారిని రిక్రూట్ చేసి.. నెలకు రూ.20 వేల జీతం ఇస్తామని హామీ ఇచ్చాడు. అయితే, ఆర్మీలో చేరడానికి రూ.350 రుసుంతో సెప్టెంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు రిజిస్ట్రేషన్లు నిర్వహించాడు. ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రూ.1.02 కోట్ల విరాళాలు సేకరించినట్లు సమాచారం. ఆలయ భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు చూపిస్తూ.. అర్చకులను బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం లాంటి దందాల్లో పాలుపంచుకున్నాడు. చిలుకూరు అర్చకుడిపై దాడి తర్వాత అతడి నకిలీ కార్యకలాపాలు బయటకు

వచ్చాయి. అయితే, ఇందుకు పోలీసులు పూర్తి ఆధారాలు సేకరిస్తున్నారు. సీపీఆర్‌సీ సెక్షన్ 340ని న్యాయ వ్యవస్థలోని కొందరు నిర్లక్ష్యం చేశారు. దీంతో ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయి. రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు చేశానని, హిందూధర్మం ఉద్ధరణకు పనిచేస్తున్నానని చెబుతూ కొన్ని ఆలయాలకు వెళ్లి అర్చకులను బెదిరించి డబ్బులు లాక్కునే ప్లాన్‌లు వేయడం రాఘవరెడ్డికి పరిపాటిగా మారింది. దాడి తరువాత రంగరాజన్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఒక్కొక్కరిని అరెస్టు చేస్తున్నారు. ఈ కేసులో వీర రాఘవరెడ్డి (ఏ1), సాయన్న (ఏ2) భూక్య గోపాలరావు (ఏ3), భూక్య శ్రీను (ఏ4) తదితరులు ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. వీర రాఘవరెడ్డిని ఐదు రోజులు కస్టడీ కోరుతూ ఉప్పరపల్లి కోర్టులో మొయినాబాద్ పోలీసులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో మొత్తం 25 మంది నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వీరిని పట్టుకునేందుకు తెలంగాణ పోలీసులు ఏపీలో కూడా గాలింపు చర్యలు చేపట్టారు.

ఇ-వేలం కం అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధం – IV ఎ) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం") క్రింద ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది) (ఐఐఎఫ్ఎల్-హెచ్ఎఫ్ఎల్) కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నెం. 98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గుర్‌గాం-122015 (హర్యానా) మరియు శాఖా కార్యాలయం: "1 ఇం.నెం. 3-62/3/ఎ/1, మేడ్చల్ రైల్వే స్టేషన్ రోడ్డు, మేడ్చల్ జిల్లా లైబ్రరీ ప్రక్కన, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501401" నకు తనఖా ఉంచిన స్థిరాస్తి యొక్క అమ్మకం. ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్ నకు బకాయిల రాబట్టుకొనుటకు "ఎక్కడ ఉన్నది అక్కడ, ఎలా ఉంటే అలా మరియు ఎటువంటి బాధ్యత" లేని ప్రాతిపదికన దానిని విక్రయించు హక్కుతో ఈ దిగువ తెల్పిన రుణ భాగాలు/ప్రాస్పెక్ట్ నెం.లలో చట్టం యొక్క చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసునకు అనుగుణంగా ఈ దిగువ తెల్పిన ఆస్తి/లను ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి ("ఎ.") స్వాధీనపర్చుకున్నారు. అమ్మకం వెబ్‌సైట్ www.iiflonehome.com వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా ఈ దిగువ సంతకందారుచే నిర్వహించబడుతుంది.

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) / గ్యారంటార్(లు)	డిమాండ్ ప్రకటన తేది మరియు మొత్తం	స్థిరాస్తి/ హామీ గల ఆస్తి యొక్క వివరం	లాంఛనప్రాయ స్వాధీనత తేది	రిజర్వు ధర
1. శ్రీ రమేష్ కురాకుల, 2. హర్షద్ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3. శ్రీమతి కురాకుల రాధిక (ప్రాస్పెక్ట్ నెం. ఐఎల్ 10486167)	09-అక్టోబర్-2024, రూ. 1,34,78,889/- (ఒక కోటి ముప్పై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)	చెంగిచర్ల గ్రామం, బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, (పూర్వం చెంగిచర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా) తెలంగాణ, 501301, ఎన్ఆర్‌జి నారపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో గల సర్వే నెం. 44 & 55, ప్లాట్ నెం. 22పై ఉన్న ఇంటి నెం. 3-108/1/22, (పిటిఐఎన్: 1000015736) (నిర్మిత ఏరియా 1221 చ.అ.లతో (గ్రౌండ్ ఫ్లోర్) మరియు ఓపెన్ ప్లాట్ నెం. 23 కలిగిన ఆస్తి యావత్తు. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం, భూమి ఏరియా, సూపర్ బిల్టప్ ఏరియా, కార్పెట్ ఏరియా, ఆస్తి ఏరియా: 3600.00, 1404.00, 1123.00.	17-డిసెంబర్-2024 05-ఫిబ్రవరి-2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 1,41,88,275/- (ఒక కోటి నలభై ఒక లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)	రూ. 85,00,000/- (ఎనభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) ఐయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) రూ. 8,50,000/- (ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ఆస్తి తనిఖీ తేది 25-ఫిబ్రవరి-2025న 1100 గం.ల నుంచి 1400 గం.ల వరకు		ఇఎండి చివరి తేది: 28-ఫిబ్రవరి - 2025న సా. 5 గం.ల వరకు	ఇ-వేలం తేది / సమయం: 04-మార్చి-2025న 1100 గం.ల నుంచి 1300 గం. వరకు	

చెల్లింపు పద్ధతి: ఇఎండి చెల్లింపులు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే చేయవలెను. చెల్లింపులు చేయుటకు https://www.iiflonehome.com దర్శించండి మరియు ఆస్తి / హామీ గల ఆస్తి కొరకు అందుబాటులో గల లింక్ ద్వారా చెల్లించండి.
గమనిక: ఒక్కొక్క ఆస్తి / హామీ గల ఆస్తి కొరకు లింక్ చెల్లింపు వేర్వేరుగా ఉంటుంది. బహిరంగ వేలం ప్రకారం కొనుగోలు చేయుటకు మీరు ఉద్దేశించిన ఆస్తి/హామీ గల ఆస్తి యొక్క లింక్ ఉపయోగించుట ద్వారా చెల్లిస్తున్నామని సరిచూసుకోండి. బ్యాలెన్స్ చెల్లింపు కొరకు – https://www.iiflonehome.com > My Bid > Pay Balance Amount లాగాన్ అవండి.

షరతులు మరియు నిబంధనలు

1. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ఆసక్తి గల బిడ్డర్లు తగినంత ముందుగా సర్వీసు ప్రొవైడర్ https://www.iiflonehome.comతో వారి వివరాలను నమోదు చేసుకొనవలసి ఉంటుంది మరియు లాగిన్ అకౌంట్, లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను సృష్టించుకోవలసి ఉంటుంది. ఆసక్తి గల బిడ్డర్లు పైన తెల్పిన శాఖా కార్యాలయం వద్ద ఇఎండి చెల్లింపు వివరాలు, కెవైసి మరియు పాన్ కార్డు యొక్క ప్రతితో పాటు వారి "టెండరు ఫారం" సమర్పించ / పంపించవలసి ఉంటుంది.
2. బిడ్డర్లు వారి ఆఫర్లను "బిడ్ పెంపు మొత్తం" కాలం క్రింద సూచించిన మొత్తం యొక్క గుణకాలలో వారి ఆఫర్లను పెంచవచ్చును. ఒకవేళ వేలం యొక్క ముగింపు సమయం యొక్క చివరి 5 నిమిషాలలో బిడ్ చేయబడిన యెడల ముగింపు సమయం తనంత తాను 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
3. విజయవంతమైన బిడ్డర్ బిడ్డు మొత్తం (ఇఎండి సర్దుబాటు చేసిన పిమ్మట) యొక్క 25 శాతాన్ని ఎటు వే బిడ్ ధర అంగీకరించబడిన 24 గంటల లోపల జమచేయవలెను మరియు బిడ్ మొత్తం యొక్క మిగిలిన 75 శాతాన్ని హామీ గల రుణదాతచే అమ్మకం యొక్క నిర్ధారణ తేది నుంచి 15 రోజుల లోపల చెల్లించవలెను. అన్ని డిపాజిట్లు మరియు పేమెంట్లు చెల్లింపులు చెల్లింపు యొక్క నిర్దేశిత పద్ధతిలో ఉండవలెను.
4. కొనుగోలుదారు సెస్, వర్తించు స్టాంపు డ్యూటీ, ఫీజు మరియు ఏదేని ఇతర చట్టబద్ధమైన బకాయిలు లేదా మునిసిపల్ పన్ను, విద్యుత్ చార్జీలు, భూమి మరియు అన్ని ఇతర అనుషంగిక వ్యయాలు, అన్ని పన్నులతో సహా ఛార్జీలు మరియు ఆస్తికి సంబంధించిన ఔట్‌గోయింగ్ రేట్ల వంటి ఇతర బకాయిలను భరించవలసి ఉంటుంది.
5. కొనుగోలుదారుడు అమ్మకం మొత్తం యొక్క ట్రాన్సాక్షన్ / చెల్లింపు యొక్క డీడిఎస్ సర్టిఫికేషన్‌ను చెల్లించవలెను మరియు ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్‌తో టిడిఎస్ సర్టిఫికెట్‌ను సమర్పించవలెను.
6. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం యొక్క ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుట కొరకు వారి బిడ్లను సమర్పించుటకు ముందు వేలం అమ్మకం మరియు దరఖాస్తు ఫారం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.iiflonehome.com మరియు https://www.iifl.com/home-loans/properties-for-auction దర్శించవలెను.
7. వివరాలు, సహాయం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల బిడ్డర్లు సర్వీసు ప్రొవైడర్ ఇ-మెయిల్ ఐడి care@iiflonehome.com సపోర్ట్ హెల్ప్‌లైన్ నెం.లు: 1800 2672 499 వద్ద సంప్రదించవచ్చును.
8. ఆస్తి వివరాలకు సంబంధించిన ఏదేని వివరాలు, ఆస్తి పరిశీలన మరియు ఆన్‌లైన్ బిడ్డు మొదలైన వాటి కొరకు ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ టోల్ ఫ్రీ నెం. 1800 2672 499 పై సోమవారం నుంచి శుక్రవారం వరకు 09.30 గం.ల నుండి 18.00 గం.ల మధ్యన కాల్ చేయవచ్చును లేదా care@iiflonehome.com నకు ఇ-మెయిల్ వ్రాయవచ్చును.
9. 7 రోజుల లోపల భౌతిక స్వాధీనత సమయం వద్ద హామీ గల ఆస్తిలో ఉన్నటువంటి గృహోపకరణాలు తీసుకొనవలసినదిగా పైన తెల్పిన సదరు రుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. లేని యెడల ఎట్టి పరిస్థితిలోనూ ఆస్తి యొక్క ఏదేని నష్టానికి ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్ ఎటువంటి బాధ్యత వహించదు.
10. రుణగ్రహీతలకు ఇంకనూ తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన వస్తువులను తీసుకొనుటలో విఫలమైన యెడల చట్టానికి అనుగుణంగా అవి విక్రయించబడును.
11. పైన తెల్పిన నిర్దేశిత సమయంలోపల విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు ఏ స్థాయిలోనైనా చెల్లించుటలో విఫలమైతే యెడల అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇదివరకే చెల్లించిన మొత్తం (ఇఎండితో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయానికి ఉంచబడుతుంది.
12. ఎటువంటి కారణం చూపకుండానే టెండరు / వేలం యొక్క షరతులు మరియు నిబంధనలను మార్చుటకు లేదా వాయిదా / రద్దు చేయుటకు అన్ని హక్కులు ఎ.కు కలవు. టెండరు / వేలంలో ఏదేని వివాదం విషయంలో ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ యొక్క ఎ. నిర్ణయమే తుది నిర్ణయం.

SARFAESI చట్టం 2002 యొక్క రూల్ 9 సబ్ రూల్ (1) క్రింద 15 రోజులు అమ్మకం ప్రకటన

టెండరు / వేలం యొక్క తేదీకి ముందు ఈ రోజు వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయాలతో పాటు పైన తెల్పిన విధంగా మొత్తాన్ని చెల్లించవలసి రుణగ్రహీతకు తెలియజేయడమైనది. లేని యెడల ఆస్తి వేలం / విక్రయించబడుతుందని మరి మిగులు బకాయిలు ఏమైనా ఉంటే అవి వడ్డీ మరియు ఖర్చులతో పాటు రాబట్టుకోబడుతుంది.

ప్రదేశం: మేడ్చల్ మల్కాజ్‌గిరి, తేది: 12-ఫిబ్రవరి-2025
సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్